
# Cancer Awareness and Screening
## (30-10-2019)




**In association with Inner Wheel Club of Vijayawada Mid Town, Women's Studies Centre of our college organised a programme on Cancer Awareness and Screening by Dr. Kesava Ramgopal, oncologist, American Oncology Institute, Guntur on 30th October, 2019 to all teaching and non-teaching women staff.**

**During the interaction, he mentioned that the early diagnosis of cancer is possible only when the women under take mammogram and Papsmear tests at regular intervals of two years. On this occasion the American oncology institute offered mammogram test and papsmear test to our college teaching and non-teaching women staff at free of cost.**

**He also explained about different types of cancers can be possible in human body but screening test can be possible only for few types of cancers like Breast cancer, surgical cancer.**








## క్యాన్సర్ సమస్యలకు నిర్దిష్ట కారణాలు తెలియదు

వన్‌టౌన్, నవంబర్ 1 (ప్రభన్యూస్) :ప్రతి ఒక్కరూ కేన్సర్ వ్యాధిపట్ల సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలని, కేన్సర్‌లో చాలా రకాల వ్యాధులు ఎందుక ప సోకుతాయో నిర్దిష్టమైన కారణాలు ఇప్పటికీ తెలియదని అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ వైద్యులు డాక్టర్ కేశవ రామ్‌గోపాల్ తెలిపారు. పాతబ స్తీలోని కేబియన్ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం కేన్సర్ వ్యాదులపై అవ గాహనసదస్సుకార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామ్‌గోపాల్ మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవన విధానం వంటి పలు అంశాలు కేన్సర్ వ్యాదులకు ప్రధాన కారణమన్నారు. అయితే ఇప్పటికీ కొన్ని రకాల కేన్సర్ వ్యాధులు ఎందుకు సోకుతున్నాయో తెలియటం లేదన్నారు. శరీరానికి మంచి ఆహారంతో పాటు తగిన వ్యాయామం క ూడా ఉండటం కారణంగా పలు వ్యాధు లకు వ్యాధులు దూరంగా ఉంటున్నామ న్నారు. వంశపారంపర్యంగా వచ్చే వ్యాధులు సైతం 50 శాతం కొన్ని ఉన్నాయన్నారు. ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించినట్లయితే వైద్య చికిత్స సులభతరం అవుతుందని తద్వారా రోగిని కాపాడవచ్చన్నారు. మహిళల్లో వచ్చే రొమ్ము కేన్సర్, సర్వైకల్ కేన్సర్ వంటి వ్యాధుల పట్ల అవగాహన కల్గి ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు మాట్లాడు తూ మారుతున్న జీవన విధానం, ఆహారపు అలవాట్లు పలు రోగాలకు ప్రధాన కారణమవుతుందన్నారు. పరిస్థి తులకు అనుగుణంగా పలు జాగ్రత్తలు తీసుకోవటం మంచిదన్నారు. అదే విధం గా రోగాల పట్ల అవగాహన కల్గి ఉండాలని సూచించారు. ఈ కార్య క్రమాన్ని స్టడీ సెంటర్ కన్వీనర్ డాక్టర్ జీ. కృష్ణవేణి నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ ఈ. వరప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేశవ రామ్‌గోపాల్

epaper.prabhanews.com

Sat, 02 November 2019
https://epaper.prabhanews.com/c/45293025

## క్యాన్సర్‌పై అవగాహన తప్పనిసరి

వన్‌టౌన్: క్యాన్సర్ వ్యాధిపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని అమెరికన్ అంకాలజీ ఇన్‌స్టిట్యూట్ వైద్యుడు డాక్టర్ కేశవ రామ్‌గోపాల్ అన్నారు. కేబీఎన్ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సును కళాశాల ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ముఖ్యవక్తగా హాజరైన డాక్టర్ కేశవ రామ్‌గోపాల్ మాట్లాడుతూ మారుతున్న ఆహరపు అలవాట్లు, జీవన విధానం వంటి అంశాలు క్యాన్సర్ వ్యాధులకు ప్రధాన కారణాలుగా పరిశోధనలు చెబుతున్నాయన్నారు. అయితే కొన్ని క్యాన్సర్లకు నిర్దిష్టమైన కారణాలను చెప్పలేకపోతున్నారని చెప్పారు. ఎటువంటి చెడు అలవాట్లు లేని వ్యక్తులు సైతం వ్యాధి బారిన పడుతున్నట్లు చెప్పారు. అయితే శరీరానికి మంచి ఆహారంతో పాటుగా తగిన వ్యాయామం ఉండటం ద్వారా కొన్ని వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు. వంశపారం పర్యంగా వచ్చే వ్యాధులు సైతం 50 శాతం కొన్ని ఉన్నాయని చెప్పారు. క్యాన్సర్‌ను ప్రారంభంలో గుర్తించినట్లయితే దానిని పూర్తిగా నయం చేసే వైద్య చికిత్స నేడు అందుబాటులో ఉందన్నారు. కార్యక్రమానికి స్టడీ సెంటర్ కన్వీనర్ డాక్టర్ జి.కృష్ణవేణి అధ్యక్షత వహించగా వైస్‌ప్రిన్సిపాల్ ఈ.వరప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Sat, 02 November 2019
https://epaper.sakshi.com/c/45

## కేన్సర్ వ్యాధులపై అవగాహన సదస్సు


మాట్లాడుతున్న డాక్టర్ కేశవ రామ్‌గోపాల్

వన్‌టౌన్, నవంబరు 1 : చాలా కేన్సర్ వ్యాధులకు నిర్దిష్టమైన కారణాలు ఇప్పటికీ తెలియదని అమెరికన్ అంకాలజీ ఇన్‌స్టి ట్యూట్ వైద్యులు డాక్టర్ కేశవ రామ్‌గోపాల్ అన్నారు. శుక్రవారం కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల ఉమన్స్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో కేన్సర్ వ్యాధులపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన డాక్టర్ కేశవ రామ్‌గోపాల్ మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవన విధానం వంటి అంశాలు కేన్సర్ వ్యాధులకు ప్రధాన కారణంగా పరిశోధనలు చెబుతున్నాయన్నారు. కొన్ని కేన్సర్‌లకు నిర్ధిష్టమైన కారణాలు చెప్పలేకపోతున్నామని చెప్పారు. శరీరానికి మంచి ఆహారంతో పాటు తగిన వ్యాయామం ఉండటం ద్వారా కొన్ని వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు. కేన్సర్‌ను ప్రారంభంలో గుర్తించినట్లయితే దానిని పూర్తిగా నయం చేసే వైద్య చికిత్స నేడు అందుబాటులో ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ రావు, స్టడీస్ సెంటర్ కన్వీనర్ డాక్టర్ జి.కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్ వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ABN Sat, 02 Nover
https://epap

## క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

### -పాల్గొన్న అమెరికన్ అంకాలజీ ఇనిస్టిట్యూట్ వైద్యులు కేశవ రామ్‌గోపాల్

ప్రజాశక్తి - వన్‌టౌన్

చాలా క్యాన్సర్ వ్యాధులకు నిర్ధిష్టమైన కారణాలు ఇప్పటికీ తెలియదని అమెరికన్ అంకాలజీ ఇనిస్టిట్యూట్ వైద్యులు డాక్టర్ కేశవ రామ్‌గోపాల్ అన్నారు. వన్‌టౌన్‌లోని కాకరపర్తి భావనారాయణ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం క్యాన్సర్ వ్యాధులపై అవగాహనా సదస్సును ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా హాజరైన డాక్టర్ కేశవ రామ్‌గోపాల్ మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవన విధానం వంటి అంశాలు క్యాన్సర్ వ్యాధులకు ప్రధాన కారణాలుగా పరిశోధనలు చెబుతున్నాయన్నారు. అయితే కొన్ని క్యాన్సర్లకు నిర్ధిష్టమైన


సదస్సులో మాట్లాడుతున్న వైద్యులు కేశవ రామ్‌గోపాల్

కారణాలను చెప్పలేకపోతున్నారని చెప్పారు. ఏ చెడు అలవాట్లు లేని వ్యక్తులు సైతం క్యాన్సర్‌కు గురవుతున్నారని చెప్పారు. అయితే శరీరానికి మంచి ఆహారంతో పాటుగా తగిన వ్యాయామం ఉండటం ద్వారా కొన్ని వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు. వంశ పారం పర్యంగా వచ్చే వ్యాధులు సైతం 50 శాతం కొన్ని ఉన్నాయని చెప్పారు. అదేవిధంగా క్యాన్సర్‌ను ప్రారంభంలో గుర్తించినట్లయితే దానిని పూర్తిగా నయం చేసే వైద్య చికిత్స నేడు అందుబాటులో ఉందన్నారు. మహిళలు రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వంటి వ్యాధుల పట్ల అవగాహన పెంచుకుంటే వాటికి దూరంగా ఉండవచ్చని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ మారుతున్న జీవన విధానం మానవులకు చాలా వ్యాధులను తీసుకొచ్చి పెడుతున్నాయన్నారు. జీవనశైలిలో జాగ్రత్తలు తీసుకోవటం ద్వారా వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు. నేడు క్యాన్సర్ వ్యాధులు అధికమవుతున్నాయని, వాటి పట్ల అవగాహన పెంచుకొని వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమా నికి స్టడీ సెంటర్ కన్వీనర్ డాక్టర్ జి. కృష్ణవేణి నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ ఈ. వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి Sat, 02 November 2019
epaper.prajasakti.com/c/45294504